# నగరంలో రెండు అంతర్జాతీయ సదస్సులు



**పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు**

**బంజారాహిల్స్:** గ్రామీణ వర్గాలకు మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయడం చేయడంతో పాటు కృత్రిమ మేధస్సుపై ఎండ్లింగ్ కాన్ఫరెన్సెస్ ఆధ్వర్యంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో రెండు వేర్వేరు అంతర్జాతీయ సదస్సులను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను శనివారం బంజారాహిల్స్ రోడ్ నెం.2లోని హైదరాబాద్ జింఖానాలో ఆవిష్కరించారు. శ్రీ ఇందు ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్, కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ సంస్థల ప్రతినిధులు బ్రోచర్లను ఆవిష్కరించిన అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీ ఇందు చైర్మన్ ఆర్.వెంకట్‌రావు, కేజీ రెడ్డి చైర్మన్ కె.కృష్ణారెడ్డి, శ్రీ ఇందు ప్రతినిధులు జీవీఎన్ ప్రసాద్, ఎండ్లింగ్ సంస్థ సీఈఓ మనోజ్ కుమార్ మాట్లాడుతూ మార్చి 12, 13 తేదీల్లో కృత్రిమ మేధస్సు అంశంపై అంతర్జాతీయ సదస్సును శ్రీ ఇందు కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని, ఆరు దేశాలకు చెందిన 800 మంది ప్రతినిధులు, ప్రొఫెసర్లు, పరిశోధకులు ఇందులో పాల్గొంటారని అన్నారు. చర్చా వేదికలు కూడా నిర్వహిస్తామని 80 పేపర్లలో జనరల్స్‌లో ప్రచురించేందుకు పంపిస్తామన్నారు. ఈ సదస్సుకు మంత్రి కేటీఆర్ హాజరవుతారన్నారు. కేజీ రెడ్డి ప్రాంగణంలో ఏప్రిల్ 3, 4 తేదీల్లో మరో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని ఇందులో కూడా సుమారుగా 800 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. సోలార్, సాంకేతికత, వ్యవసాయ ఆధారిత అంశాలను ఎక్కువగా చర్చిస్తామన్నారు.

సాక్షి హైదరాబాద్
Sun, 09 February 2020
https://epaper.sakshi.com/c/48828229

నమస్తే తెలంగాణ



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీఇందు చైర్మన్ వెంకట్రావు, కేజేరెడ్డి కళాశాల చైర్మన్ కృష్ణారెడ్డి తదితరులు

# మార్చి 12,13 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు

బంజారాహిల్స్(నమస్తే తెలంగాణ): రోజురోజుకూ పెరుగుతున్న నూతన సాంకేతిక అభివృద్ధిని గ్రామీణ ప్రాంతాల్లోకి తీసుకెళ్లడంతోపాటు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగంపై అంతర్జాతీయ సదస్సును మార్చి 12,13 తేదీల్లో నిర్వహిస్తున్నామని సదస్సు నిర్వాహకులైన ఎండ్లింగ్ కాన్సరెన్సెస్ సంస్థ సీఈవో మనోజ్‌కుమార్ తెలిపారు. బంజారాల్స్ రోడ్ నం.2లోని జింఖానాక్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సుకు సంబంధించిన బ్రోచర్లను శ్రీ ఇందు ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ ఆర్.వెంకట్రావు, కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ కృష్ణారెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. శ్రీ ఇందు కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న సదస్సులో భాగంగా దేశవిదేశాలకు చెందిన 800మంది ప్రతినిధులు, ఆచార్యులు, పరిశోధకులు పాల్గొనడంతోపాటు పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారన్నారు. ఈ సదస్సుకు మంత్రి కేటీఆర్, ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ తదితరులు హాజరవుతారన్నారు. దీంతోపాటు ఏప్రిల్ 3,4 తేదీల్లో మరో సదస్సును కేజీ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సదస్సులో సౌరవిద్యుత్, సాంకేతికత, వ్యవసాయ ఆధారిత అంశాలపై చర్చిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అర్‌ఎస్.జాగిర్దార్, డా.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

Date : 09/02/2020 EditionName : Hyderabad PageNo : Page 15

ఈనాడు
epaper.eenadu.net

# మార్చి, ఏప్రిల్‌లలో అంతర్జాతీయ సదస్సులు

**జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే:** గ్రామీణ వర్గాలకు మారుతున్న ఆధునిక సాంకేతికతను పరిచయం చేయడంతో పాటు కృత్రిమ మేధస్సుపై ఎండ్లింగ్ కాన్ఫరెన్సస్ ఆధ్వర్యంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో రెండు వేర్వేరు అంతర్జాతీయ సదస్సులను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను శనివారం బంజారాహిల్స్‌లోని జింఖానా క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీఇందు ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్, కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ సంస్థల ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 'శ్రీఇందు' ఛైర్మన్ ఆర్.వెంకట్రావు, 'కేజీ రెడ్డి' ఛైర్మన్ కె.కృష్ణారెడ్డిలతో పాటు శ్రీఇందు కళాశాల ప్రతినిధులు ఆచార్య జి.వి.ఎస్. ప్రసాద్, కేజీ రెడ్డి ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపల్ ఆర్.ఎస్.జహగిందార్, అసోసియేట్ ప్రొఫెసర్ డా.శివశంకర్, ఎండ్లింగ్ సంస్థ సీఈఓ మనోజ్‌కుమార్ వివరాలను వెల్లడించారు. మార్చి 12, 13 తేదీల్లో ఇబ్రహీంపట్నంలోని శ్రీఇందు కళాశాల ప్రాంగణంలో కృత్రిమ మేధస్సు అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో వివిధ దేశాలకు చెందిన 800 మంది ప్రతినిధులు, ఆచార్యులు, పరిశోధకులు పాల్గొంటారన్నారు. దాదాపు 80 పరిశోధన పత్రాలను సమర్పిస్తారన్నారు. గ్రామీణ వర్గాలకు మారుతున్న ఆధునిక సాంకేతికత అంశంపై చిలుకూరులోని కేజీ రెడ్డి కళాశాల ప్రాంగణంలో ఏప్రిల్ 3, 4 తేదీలలో మరో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 800 మంది ప్రతినిధులు హాజరవుతారని.. 200 పరిశోధన పత్రాలు సమర్పిస్తారని వివరించారు. సోలార్ విద్యుత్తు, సాంకేతికత, వ్యవసాయ ఆధారిత అంశాలపై చర్చిస్తామన్నారు. సదస్సుల్లో పాల్గొనేవారు ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సంస్థ డైరెక్టర్ దేవీప్రసాద్ పాల్గొన్నారు.



సదస్సుల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జహగిర్దార్, మనోజ్‌కుమార్, డా.శివశంకర్, జీవీఎన్ ప్రసాద్, దేవీప్రసాద్

మహే

Date : 09/02/2020 EditionName : TELANGANA( HYDERABAD, KHAIRATABAD ) PageNo : 02



# కృత్రిమ మేధస్సుపై మార్చి, ఏప్రిల్ నెలలో అంతర్జాతీయ సదస్సులు

**బంజారాహిల్స్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి):** గ్రామీణ వర్గాలకు మారుతున్న ఆధునిక సాంకేతికను పరిచయం చేయడంతో పాటు కృత్రిమ మేధస్సుపై ఏండ్లింగ్ కాన్ఫరెన్స్ ఆధ్వర్యంలో మార్చి, ఏప్రిల్ నెలలో రెండు వెర్వేరు అంతర్జాతీయ సదస్సులను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను బంజారాహిల్స్‌లోని జింఖాక్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీఇందు ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్, కేజీ రెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ సంస్థల ప్రతినిధులు బ్రోచర్‌ణు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ ఇందుకు చైర్మన్ ఆర్ వెంకట్రావ్, ప్రొఫెసర్ డాక్టర్ శివశంకర్, ఎండ్లింగ్ సంస్థ సీఈఓ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ మార్చి 12,13 తేదీల్లో కృత్రిమ మేధస్సు అంశంపై అంతర్జాయతీ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. పలు దేశాలకు చెందిన 800 మంది ప్రతినిధులు ఆచార్యులు పరిశోధకులు పాల్గొంటారని తెలిపారు. గ్రామీణ వర్గాలకు మారుతున్న ఆధునిక సాంకేతికత అనే అంశపంపై కేజీ రెడ్డి ప్రాంగణంలో ఏప్రిల్ 3,4వ తేదీల్లో మరో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.